# ధీరులు

**కథానిక**

డాక్టరు ఎ. విజయలక్ష్మి

మధ్య మెట్టు మీద ఒక నిమిషం ఆగి అలుపు తీర్చుకుని, మళ్ళీ ఎక్క సాగింది వసంత. తన భర్త, మిగతా లెక్చరర్స్ ఎంత ఎగతాళిగా నవ్వినా తన అలవాటు మార్చుకో లేక పోతూంది.

"ఎందు కంత గొంతు చించుకుని ప్రతి ఒక్కడినీ అర్థమయిందా అర్థమయిందా అని పరామర్శించి మరీ పాఠాలు చెప్పడం?! నీ నిజాయితీని, కర్తవ్య నిర్వాహణని గుర్తించి ఏలిన వారు ఏ 'పద్మవిభూషణ్' బిరుదుతోనో సత్కారిస్తారని పేరాశ పడుతున్నావేమో! ఇలాగే స్ట్రెయినయావంటే 'పద్మభూషణ' బిరుదుకు బదులు, పల్మనరీ ట్యుబర్క్యులోసిస్సో', లేకపోతే ఏ 'థ్రోట్ కేన్సరో' వస్తుంది జాగ్రత్త" అంటూ చిరాకుపడతాడు వసంత భర్త మోహనరావు.

ఈ ప్రభుత్వం వారిచ్చే యింతోటి జీతాలకి ఎందుకండీ వసంతగారూ, అంతకష్ట పడడం! టయిముకు వెళ్ళి క్లాసులో కూర్చొని నోటి కొచ్చింది నాలుగు ముక్కలు చెప్పి, గంట కొట్టగానే బయటికొచ్చేస్తే మనని అడిగే దెవరు? అదృష్టం బావుండి చేతకాని ప్రిన్సిపాలెవరైనా వస్తే మన రొట్టె విరిగి నేతిలోపడినట్లే. అసలు క్లాసుకే వెళ్ళక పోయినా అడిగే నాథుడుండడు. స్టూడెంట్స్‌కి మీకు వచ్చిందంతా నూరి పోసి విజ్ఞానఖనుల్ని చెయ్యాలనే చాదస్తాన్ని వదులుకోక పోయారంటే, అసలే మీ ఆరోగ్యం అంతంత మాత్రం- మీకొచ్చే జీతం మీ మందుల ఖర్చుకు సరి పోదు. వసంత గారూ! అనుభవజ్ఞులం మేంచెపుతున్నాం వినుకోండి. మనం ఎదురు చూడాల్సింది 'బిల్' కోసం, 'బెల్' కోసం. విద్యార్థుల బాగు కాదు". అంటూ నీతిబోధ చేస్తారు, వసంత తోటి లెక్చరర్స్.

వసంత కామాటలన్నీ గుర్తొచ్చి, సన్నగా నవ్వుకుంది. పై అంతస్తులో, కొచ్చేసరికి ఆయాస మొచ్చినట్లయి, రెయిలింగ్‌ని పట్టుకుంది. కళ్ళు తెరిస్తే

# తమిళ మినీ కవితలు

అనువాదం:

చల్లా రాధాకృష్ణశర్మ

## ✻ దేశభక్తి ✻

మా కుటుంబంలో
దేశభక్తికి కొదువ లేదు.

తాతయ్య యేమో
ఢిల్లీ .... ఢిల్లీ....

నాన్న యేమో
కేరళ ... కేరళ ...

అన్నయ్య యేమో
ఒరిస్సా ... ఒరిస్సా ...

అక్కయ్య యేమో
కర్ణాటక ... కర్ణాటక ...

తమ్ముడి కేమో
ఉ. ప్ర.... ఉ. ప్ర...

నేనూ, అమ్మా,
చెల్లెలు (ముడేళ్లది)
తలా ఒకరికి
ఒక్కొక్క రాష్ట్రం
లాటరీ టికెట్లు అమ్మడం.
తమిళనాడులో నివసించే
మా కుటుంబంలో
దేశభక్తికి కొదువ లేదు.

నిమల విశ్వనాథన్

అంత పెద్ద బిల్డింగ్ తల్ల క్రిందులవుతున్నట్టనిపించి, కళ్ళు మూసుకుంది. పదడుగులు వేస్తె స్టాఫ్ రూమ్ వచ్చేస్తుంది. నాలుగడుగులు బలవంతాన వేసేసరికి నాలుగు మైళ్లు నడిచినట్టనిపించి గోడని ఆసరా చేసుకుని నిలబడింది. తననా స్థితిలో ఎవరైనా చూస్తారేమోనని ఎదురుగా చూసి, కళ్ళు తిరగడంతో గట్టిగా మూసుకుంది. స్టాఫ్ రూమ్ లోనుంచి ఘొల్లుననవ్వులు వెకిలి మాటలు వసంత చెవుల్లో పడ్డాయి. వసంత దిగ్భ్రాంతితో మాటలు వింటూంది.

తమ కో లెక్చరర్ మాధవ రావు భార్య వనజ గురించి ఆ విసుర్లన్నీ. ఉత్తుంగజలపాతంలా, పరుగులు పెడుతున్న ప్రవాహంలా, కొంచెం ఎక్కువ వేగంతో వీస్తున్న మలయమారుతంలా వుంటుంది వనజ. గలగలా నవ్వుతూ, ఎంత క్రొత్త వారితోనైనా సరే వరసలు కలిపేసి, ఆత్మీయంగా మాట్లాడే వనజని చూస్తే, ఆశ్చర్యం కలుగుతుంది. స్వార్థం, కపటం, హిపోక్రసీ రాజ్యమేలుతున్న ఈ రోజుల్లో ఇంత నిస్సంకోచంగా, నిష్కల్మషంగా ఎలా ప్రవర్తించ గలుగుతూందీ అమ్మాయి! ఇంత స్వేచ్ఛగా హాయిగా ఎలా నవ్వ గలుగుతూంది - అనిపిస్తుంది. కాని ... ఆమెనెంత నీచంగా చిత్రించుతున్నారు వాళ్ళు! వసంతకి నీరసం ఎక్కువయినట్లు అనిపించింది.

"ఇంటి కెళ్తే చాలు అన్నయ్యగారు, అన్నయ్యగారంటూ జిడ్డులా పట్టుకొంటుంది. ఒదిలించు కుందామన్నా, ఒక్కపట్టాన వదలదు" ఒక గొంతు వక్రభాష్యం. హృదయంలో మెత్తని చోటునేదేలేని కఠినుడివి, ఆ అమ్మాయి ఆప్యాయత జిడ్డులా కనబడడంలో ఆశ్చర్యంలేదు, అనుకుంది వసంత.

"అన్నీ భోగంవేషాలు! మాధవరావు కాబట్టి ఊరుకుంటున్నాడు. నేనయితేనా, నరికి పోగులు పెట్టేవాణ్ణి" ఒక గొంతు బీరాలు ... అంత మంచి అమ్మాయినే యింత దరిద్రంగా చిత్రిస్తున్న వాళ్లు ఏ ఆడదాన్నీ గౌరవించ లేరు, తన తల్లిని, చెల్లిని, భార్యని కూడా - వసంత బుగ్గల్లోకి ఆవిర్లు వచ్చాయి.

"ఎంతటి నెరజాణ కాకపోతే పరాయి మొగాళ్ళతో ఏమాత్రం బెదురు లేకుండా అలా మాట్లాడ

## ❋ శకునం ❋

ప్రొద్దున లేచిన
నల్లని పిల్లి
ఆహారం కోసం
బయటికి వెళ్ళింది ...

అడ్డంగా మనిషి
రావడం చూసి
నల్లని పిల్లి
దిగులు చెందింది.

"వెడుతున్న పని
అవుతుందో అవదో
పాడు మనిషి
అడ్డంగా వచ్చాడు."

అమృద భారతి

## ❋ పౌరుషం ❋

అనుకున్న ప్రకారం
అన్నీ అడిగి తీసుకని
ఆ తర్వాతనే
అగ్ని ప్రదక్షిణం చేసి
మాంగల్య ధారణం చేయ
ముందుకు వచ్చిన
ఓ మహా పురుషుడా!
నిన్ను
చూడలేక సిగ్గుపడే
తల వంచుకున్నాను.
లజ్జ వల్ల మాత్రం కాదు!

మహాప్రభు

గలుగుతుంది! మా ఆవిడ కయితే పరాయి మగాడి ఎదుట పడాలంటేనే చచ్చే భయం" - ఒక వెకిలినవ్వు. నిన్ను తప్ప ప్రపంచంలో మరెవ్వరిని ఎరుగని నీ భార్య పురుషులంతా నీ లాంటి అధములేనని అపోహపడుతూ వుండి వుంటుంది. నీలాంటి 'రోగ్'ని కట్టుకున్న ఫలితమది, వసంతలో ఆవేశం ఎగసి పడుతూంది.

"నోరు మూసుకొని ఇంట్లో పడుండక ఎందుకండీ ఆ కులుకులూ, ఒయ్యారాల ప్రదర్శన?! యీ ఆడాళ్ళని..." యింక వినలేక చెవులు మూసుకుంది వసంత.

ఈ మాటలు మాట్లాడుతూంది పల్లె టూళ్ళలో రచ్చబండ దగ్గర కూర్చుని హాస్కకొట్టే చదువు, సంధ్యాలేని సోమరి పోతులు కాదు, పుకార్లని అవలీలగా వండి వడ్డించే అమ్మలక్కలూ కాదు. పవిత్రమైన వృత్తిలో వున్న గ్రాడ్యుయేట్సు, పోస్ట్ గ్రాడ్యుయేట్సు అయిన మగ 'ధీరులు.'

# వీరుడెవడు?

## కె. ముండె

(పద్ధాలుగేళ్ల విద్యార్థి, జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లిక్)

వాడు బలశాలి
పోట్లాట యిష్టం వాడికి
తనకంటె పెద్దవాళ్ల మీదికే
ఉరుకుతాడు.
వీరుడా వాడు?

వాడో వసపిట్ట
ప్రతి ఒక్కరికీ
తన ఘనకార్యాలు
ఏకరు పెడతాడు
కాని నన్నడక్కండి
వాడు చెప్పేదాంట్లో
నిజమేదో, కానిదేదో.
వీరుడా వాడు?

వాడో పెద్ద భట్టీగాడు
అన్నిట్లో వాడే ఫస్టు
అయితే తాను చదివింది
నేర్చిందీ అంతా
తనకోసమే దాచుకుంటాడు,
వీరుడా వాడు?

వీడు మరీ బలశాలేం కాడు
కాని ప్రతి ఒక్కరికి
సాయపడడానికి శ్రమిస్తాడు
వీడు చక్కగ మాటాడలేడు
కాని వీడి చేతలు మాటాడతాయి
చక్కగా
వీడు భట్టీ పెట్టడు
కాని వీడికి
జ్ఞాన తృష్ణ చాలా వుంది
తన మేలు కోసం,
సమాజం మేలు కోసమూ -
వాణ్ణి వీరుడంటాన్నేను.